# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

## నేటి వనిత

-పెరుమాండ్ల శ్రీదేవి

డియర్ మాళవిక!

నేను నా ప్రేమను ఎన్నోసార్లు నీకు తెలియపరిచాను. కానీ నీవు నా ప్రేమని నిర్లక్ష్యం చేసావు. అయినా నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. ఇది నా ఆఖరి సందేశం. నువ్వు సరిగ్గా ఐదుగంటలకు బీచ్‌కి వచ్చి 'ఐ లవ్ యూ' అనాలి. లేదంటే అక్కడే సముద్రంలో పడి చచ్చిపోతాను. నిజమైన ప్రేమ చావులోనే వుంటుందంటారు. నేను చనిపోయినాకయినా నాప్రేమను నీవు గుర్తిస్తే నేను ధన్యుణ్ణి. నీ ప్రేమ భిక్ష కోరుతూ...

-సుధాకర్

రక్తంతో రాసిన ఆ లేఖను చదవగానే మాళవిక కాళ్లల్లో సన్నగా వణుకు మొదలయింది. 'తనను సుధాకర్ ఇంతగా ప్రేమిస్తున్నాడా? తనకోసం అతను చావడానికి కూడా సిద్ధపడుతున్నాడా? అసలు ఒక మనిషిని ఇంతగా ప్రేమించడం సాధ్యమా? సుధాకర్ గొప్పింటి బిడ్డ. అతను ఎన్నోసార్లు ఆమెకు తన ప్రేమ విషయాన్ని తెలియజేసాడు. కానీ తను అంతగా పట్టించుకోలేదు. తన చదువేంటో, తన పరీక్షలేంటో, తన భవిష్యత్తు ఆలోచనలతోనే వుండేది. కానీ ఇప్పుడు ఆమె ఆలోచలను మళ్లిస్తూ ఈ లేఖ.

"నా మనసు నీకు అంకితమయిపోయింది మాళవికా! నీవు అవునన్నా కాదన్నా నిన్నే ప్రేమిస్తాను. నీ నామస్మరణలోనే జీవితాంతం గడిపేస్తాను"

ఇక ఆమె ఆగలేకపోయింది. టైము చూసింది. నాలుగున్నర... తొందరగా తయారై బయటకి వచ్చి



## గెడ్డం మీద గ్లాసులు

సాహసవంతులు చేయలేనిదంటూ ఏమీ ఉండదు కదండీ. అందుకే అశ్రితాఫర్మర్ అనే సాహసికుడు 75 బీరు గ్లాసుల్ని తన గెడ్డంపై పెట్టుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. పదిసెకన్లపాటు ఈ గ్లాసులు ఉంచుకుని అందరినీ నోరు తెరిచేలా చేసాడు. బాల్‌పై నిలబడడం, నారింజపండుని ముక్కుతో తోసుకుంటూ వెళ్లడంలాంటివెన్నో వింత వింత పనులు చేసి అందరినీ మెప్పించాడు.

## ఆడవాళ్ల ఫ్యాక్టరీ

మద్రాస్‌లో మసాలా దినుసులు తయారుచేసే ఓ కంపెనీలో పని చేసే అందరూ ఆడవాళ్ళే. ఆ ఫ్యాక్టరీలో దాదాపు ఐదువేలమంది పనిచేస్తారు. అయితే దీని యజమాని మాత్రం శ్రీలంక జాతీయుడు. 1992లో స్థాపించిన ఈ కంపెనీలో నేటికీ అందరూ ఆడవాళ్ళే పని చేస్తుండడం విశేషం. పురుషుల కంటే స్త్రీలే బాగా పని చేస్తారని అతని వాదన. పైగా స్త్రీలకి ఓ బాధ్యత అప్పగిస్తే సరిగ్గా నెరవేరుస్తారని అతని నమ్మకం.

## ఒబెసిటీ పిల్లి

జనాలు ఒబెసిటీతో తెగ బాధపడిపోతున్న ఈ రోజుల్లో బెర్లిన్‌లో ఓ పిల్లి కూడా తన స్థూలకాయంతో తెగ బాధపడిపోతోందిట. 20 కేజీలున్న ఈ ఒబెసిటీ పిల్లి ఇతర పిల్లుల కంటే ఆరురెట్లు బరువుండడం విశేషం. మామూలుగా ఓ పిల్లి రోజుకు 300 గ్రాముల ఆహారం మాత్రమే తీసుకుంటే, ఈ పిల్లి మాత్రం రోజుకు రెండు కేజీల ఆహారం భుజిస్తుంది.

-శిరీష

కనిపించిన ఆటో ఎక్కి పోనీయమంది.

బీచ్‌లో బండరాయి మీద కూర్చుని సముద్రం వైపు చూస్తున్నాడు సుధాకర్.

"సుధాకర్!" పిలిచింది నెమ్మదిగా.

తల తిప్పిన సుధాకర్ ఆనందానుభూతికి లోనయ్యాడు. కొంతసేపు ఇద్దరి మధ్యా నిశ్శబ్దం.

"ఐ లవ్ యూ సుధాకర్" అంటూ సున్నితంగా అతని చేతిని చుంబించింది.

***

సీసాలోని విస్కీ జివ్వున పైకి ఎగజిమ్మింది. నవ్వులతో, కేరింతలతో, బ్రాందీ సీసాల గలగలతో ఆ ప్రదేశమంతా మారుమ్రోగిపోయింది.

"భలేగా లైనులో పెట్టావు గురూ అమ్మాయిని" మత్తుగా అన్నాడు ఒకడు.

"మరేమనుకున్నావురా మన సుధాకర్‌గాడంటే! వాడి కంట్లో పడిన ఏ అమ్మాయైనా వాడి ఒళ్ళో వాలాల్సిందే" అన్నాడు మరొకడు.

"ఏంట్రా మేము ఇంత సంతోషంగా నిన్ను పొగుడుతుంటే నువ్వేమో ఆలోచిస్తున్నావు" అన్నాడు మూడోవాడు.


"అదికాదురా. దానిని లైన్‌లో అయితే పెట్టాను గానీ ఎలా లొంగదీసుకోవాలో అర్థంకావడంలేదు" అసహనంగా అన్నాడు సుధాకర్.

"ఏముంది బ్రదర్ సెంటిమెంటు మీద దెబ్బ కొట్టు. పెళ్లి చేసుకుంటానను. అంతే ఫినిష్" అన్నాడొకడు.

***

"మాళవికా! ఇది నా ప్రేమసాక్షిగా నీ చేతికి తొడుగుతాను. ఈరోజు నుండి పంచభూతాల సాక్షిగా, మానసికంగా నువ్వు నా భార్యవి. త్వరలోనే అమ్మానాన్నలకు చెప్పి ముహూర్తం పెట్టిస్తాను" ఆమె చేతికి ఉంగరం తొడుగుతూ అన్నాడు సుధాకర్.

మాళవిక కళ్లల్లో కోటి దీపాల వెలుగు. ఆ ఉంగరం వైపే మురిపెంగా చూసుకుంటూ పెళ్లి గురించిన ఊహల్లో తేలిపోతోంది ఆమె.



"ఆకాశమంత పందిరిలో, భూదేవంత మంటపంలో రంగురంగుల పూల తోరణాల మధ్య పెళ్లికూతురి ముస్తాబులో రతీదేవిలా నునుసిగ్గుల మొగ్గయి నువ్వూ, పెళ్లికొడుకు ముస్తాబులో నవమన్మథునిలా నేను నీవైపు కొంటెచూపులు చూస్తూ, పూలబాణాలు విసురుతూ..." అతను కన్విన్సింగ్‌గా చెప్పుకుపోతున్నాడు. అప్పటికే మాళవిక కళ్ళు అరమోడ్పులయ్యాయి. అది గమనించిన అతను అదే అదనుగా ఆమె నడుము చుట్టూ చేయి వేసాడు. ఆమెలో చిన్న ప్రకంపన. కాస్త ముందుకెళ్లి ఆమె పెదవుల్ని గాఢంగా చుంబించాడు. ఆమెలో ఒక నిశ్శబ్ద విస్ఫోటనం. ఆమె కళ్లల్లో మెరిసిన తటిల్లితా మేఘం.

అప్పటికే ఆమె పూర్తిగా వివశురాలయింది. ఇతను నా వాడు అనే భావం తప్ప ఆమె మరేం ఆలోచించడం లేదు. అతను నెమ్మదిగా ఆమెను మంచం మీదకి చేర్చాడు. అతనిని వారించే స్థితిలో ఆమె ఎప్పుడో దాటిపోయింది. నెమ్మదిగా ఆమె చేతులు అతని భుజాల చుట్టూ అల్లుకున్నాయి.

ఆమె పూర్తిగా దారిలోకి వచ్చిందని గమనించిన అతను ఇక ఆలస్యం చేయకుండా ఆమెను ఆక్రమించుకున్నాడు.

***

"ఎక్కడినుండి వస్తున్నావు" మాళవికనే సూటిగా చూస్తూ అడిగింది మౌనిక.

మాళవిక, మౌనిక ఇద్దరూ హాస్టల్‌లో రూమ్‌మేట్స్. అంతకుమించి ప్రాణస్నేహితులు.

"సుధాకర్ రూమ్ నుండి" చెప్పింది మాళవిక.

"రూమ్‌ల వరకు వెళ్లిందన్నమాట వ్యవహారం"

"అవును" విసుగ్గా అంది మాళవిక.

మౌనిక తీక్షణంగా చూసింది మాళవికను.

"చూడు మాళవికా! అందం, చదువు, తెలివితేటలు వున్న నువ్వు ఎందుకు ఇంత తెలివితక్కువ పనిచేస్తున్నావో అర్థం కావడంలేదు. సుధాకర్ ఒక జులాయి, తాగుబోతు, స్త్రీలోలుడు"

"నేను నమ్మను. అతను నన్ను మనసారా ప్రేమించాడు. మేమిద్దరం పెళ్లి చేసుకోబోతున్నాము."

ఆమె మాట పూర్తికాకుండానే ఆమె చెంప ఛెళ్ళుమంది.

"నిన్ను చదివించి గొప్పదాన్ని చేయాలని నీ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో చదివిస్తుంటే నువ్వు చేస్తున్న నిర్వాకం ఇదా. రేపు జరగరానిది జరిగితే నీ తల్లిదండ్రుల్ని ఈ సమాజం ఈసడిస్తుంది. నీ బ్రతుకు నరకమవుతుంది. ఆలోచించుకో" అని కోపంగా అక్కడినుండి వెళ్లిపోయింది మౌనిక.

***

"ఏమిటి కడుపా?" కాలర్‌ను పైకి ఎగదోసుకుంటూ నిర్లక్ష్యంగా అన్నాడు సుధాకర్.

"అవును సుధాకర్. మనం వెంటనే పెళ్లి చేసుకుందాం" ఆందోళనగా అంది మాళవిక.

ఆమె మాటలకు పగలబడి నవ్వాడు సుధాకర్.

విషయం తెలియగానే అతనే పెళ్లికి తొందరప డతాడనుకుంది మాళవిక. కానీ ఈ సన్నివేశం ఆమె ఊహించలేదు.

"ఏంటి పెళ్లికి ముందే కడుపు తెచ్చుకున్న నిన్ను నేను పెళ్లి చేసుకోవాలా? ఇలా కడుపొచ్చిన ప్రతి ఆడదాన్ని పెళ్లి చేసుకుంటే నా ఇల్లు పెళ్లాల తోనే నిండిపోతుంది"

ఆ మాటలకి నిర్ఘాంతపోయింది మాళవిక.

"అంటే...అంటే" ఆమెకు మాట పెగలడంలేదు.

"అంటే ఏమీలేదు మైడియర్. పెళ్లికి ముందే పరాయి మగాడికి శరీరాన్ని అప్పగించిన నిన్ను నేను ఎలా నమ్మాలి. నాతో తిరిగినట్లుగా ఇంకొక రితో తిరగలేదని గ్యారంటీ ఏమిటి?" తాపీగా అన్నాడు సుధాకర్.

అతని మాటలు శూలాల్లా తాకుతుంటే విలవి ల్లాడుతోంది ఆమె.

కొంత డబ్బు తెచ్చి ఆమె మొహాన విసిరి "ఇదిగో ఈ డబ్బుతో అబార్షన్ చేయించుకో. మరో విషయం. నా స్నేహితులు కూడా నీమీద మోజు పడుతున్నారు. వారికికూడా కోపరేట్ చేసావనుకో... ఇటు ఎంజాయ్ చేయవచ్చు అటు డబ్బూ దక్కు తుంది. ఏమంటావు?" అన్నాడు.

ఆ మాటలతో మాళవిక ఆవేశంతో ఊగిపోతూ అతని కాలర్ పట్టుకుని "బాస్టర్డ్. నువ్వే కదరా నన్ను ప్రేమించానంది. నువ్వే కదరా నా వెంట పడింది. నా జీవితాన్ని నాశనం చేశావు కదరా" హిస్టీరిక్‌గా అరుస్తూ అతని రెండు చెంపలు వాయి స్తోంది.

సుధాకర్ ఊహించని పరిణామానికి బిత్తర పోయి ఆ తరువాత తేరుకుని ఆమె పట్టునుండి విడి పించుకుని, ఆమెను జుట్టుపట్టి ఈడ్చుకొచ్చి వీధి లోకి నెట్టాడు.

"పోవే పో. నీ దిక్కున్నచోట చెప్పుకో వెళ్ళు" అని విసురుగా తలుపేసుకున్నాడు.

నడిరోడ్డుమీద రెండు చేతుల్లో మొహం దాచు కుని దీనంగా రోదిస్తోంది మాళవిక.

★★★

"ఆ తరువాత ఏం జరిగిందిరా?" సస్పెన్స్ నవల విన్నంత ఆసక్తిగా వింటూ విరగబడి నవ్వుతూ అడుగుతున్నారు సుధాకర్ స్నేహితులు.

"ఏముందిరా... దాని జుట్టు పట్టుకుని ఈడ్చి బయటకు నెట్టి దిక్కున్నచోట చెప్పుకో అన్నాను" ఏదో గొప్పపని చేసినట్లుగా గర్వంగా చెప్పాడు సుధాకర్.

"యు ఆర్ గ్రేట్‌రా" చప్పట్లు కొడుతూ విరగ బడి నవ్వుతూ అన్నారు.

"మాళవిక చాప్టర్ క్లోజ్ అయింది. నెక్స్ట్ టార్గెట్ ఎవర్రా?" ఒకడన్నాడు.

"ఈ సంవత్సరమే మన కాలేజీలో ఫస్ట్ ఇయ ర్‌లో జాయిన్ అయిందే.. రమ్య అని.. దానిని లైన్‌లో పెట్టడం, మాళవికను లైనులో పెట్టినంత కష్టమేంకాదు. వారం తిరిగేలోగా రమ్యను నా ఒళ్ళో వాలేట్టు చేసుకుంటాను" అన్నాడు సుధాకర్.

"నువ్వు తలచుకుంటే నీ ఒళ్ళో వాలని అమ్మాయి ఎవర్రా?" అన్నారు అతని స్నేహి తులు. సుధాకర్ గర్వంగా తల ఎగరేసాడు.

ఇంతలో కాలింగ్‌బెల్ మోగడంతో విసురుగా వెళ్లి తలుపు తెరిచాడు సుధాకర్.

అతను తలుపు తెరిచాడో లేదో ఒక చేయి బలంగా అతని మొహానికి తాకింది. ఆ దెబ్బకి అతను ఎగిరి స్నేహితుల దగ్గర పడ్డాడు. ఊహిం చని ఈ పరిణామానికి అతని స్నేహితులు కొయ్య బారిపోయారు. సుధాకర్ తల విదుల్చుకుని తేరు కుని చూసేలోపు లోపలికి ప్రవేశించింది ఎస్.ఐ. వైజయంతి. ఆమె వెనుకే మాళవిక.

"మాళవిక అనే ఈ అమ్మాయి వెంటపడి, ట్రాప్ చేసి ప్రేమ పేరుతో వంచించి గర్భవతిని చేసినం దుకు నిన్ను అరెస్టు చేస్తున్నాను. నీవు రాసిన ఉత్త రాలు, నువ్వు మాళవికకు ప్రెజెంట్ చేసిన ఉంగరం కొన్న జ్యూయలర్స్ షాప్ ఓనర్నీ, మీరు తిరిగిన ఐస్‌క్రీం పార్లర్స్ ఓనర్స్‌నీ కలసి సాక్ష్యాల్ని ఫైల్ చేసాను. నిన్ను ఇక జైల్లో పెట్టడమే మిగిలింది. కమాన్" అంటూ సుధాకర్ కాలర్ పట్టుకుని బయ టకు ఈడ్చుకొచ్చింది వైజయంతి.

ఆమెతో వచ్చిన కానిస్టేబుల్స్ అతని రెక్కలు విరిచి పట్టుకున్నారు.

"ఊ... టేక్ హిమ్ ఎవే" అంది హుంకరిస్తున్న ట్లుగా.


ఆమె అలా అనగానే కానిస్టేబుల్స్ అతన్ని లాక్కెళ్లి జీపులో కూర్చోబెట్టారు.

సుధాకర్ స్నేహితులు భయంతో బిగుసుకుపో యారు. వైజయంతి మాళవిక వైపు తిరిగి "నీ భవి ష్యత్తు గురించి కూడా ఆలోచించకుండా ధైర్యంగా ఈ నిర్ణయం తీసుకున్నందుకు నిన్ను అభినందిస్తు న్నాను" అంది.

"నాలా మరో ఆడపిల్లకు ఇలా జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకు న్నాను మేడమ్" అంది మాళవిక.

వైజయంతి, మాళవిక భుజం తట్టి జీపులో కూర్చుంది. జీపు కదిలింది స్టేషన్ వైపుగా.

★



## యాదృచ్ఛికం

ఎప్పుడూ లైఫ్‌లోనూ, ఇండస్ట్రీలోనూ వెరై టీని కోరుకునే తారలకి అప్పుడప్పుడు కొన్ని సంఘటనలు నివ్వెరపరుస్తుంటాయి. మాజీ మిస్ వరల్డ్ ప్రియాంకాచోప్రాకి ప్లాన్, కిస్మత్ చిత్రాల్లో పోషించిన పాత్రలే ఇపుడు మళ్లీ అసం భవ్ చిత్రంలో పోషిస్తోంది. ప్లాన్, కిస్మత్ చిత్రాల్లో బార్ డాన్సర్, పాప్ సింగర్‌గా నటిం చిన ఈ భామ కొత్త చిత్రంలో కూడా ఇంచు మించు ఇలాంటి పాత్రలో ప్రేక్షకులకి దర్శనం ఇవ్వబోతోంది. ఇదిలా ఉంటే ఆమె మంచి డాన్సింగ్ స్కూల్‌లో జాయినై తర్ఫీదు పొందడం మంచిదేమో అని ఇండస్ట్రీ జనాలు సలహా ఇస్తున్నారు.

